**1ME1511** **104**

# Paper - III

**Time : 3 Hours** **Max. Marks : 150**

---

Note : (1) The candidate has to answer **all 15** questions.

(2) Each Section has **Five** Questions with internal choice.

(3) Each Question carries **10** marks.

(4) The Question Paper is set in English and translated into Telugu.

(5) The English version will be considered as the authentic version for valuation purpose.

(6) Write the answers only in the space provided below the each question which is printed in the Answer Booklet. Any deviation will not be considered for valuation.

సూచనలు : (1) అభ్యర్థి ఇవ్వబడిన అన్ని **(15)** ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

(2) ప్రతి విభాగంలో అంతర్గత ఎంపిక విధానంలో ఐదు ప్రశ్నలు ఇవ్వబడ్డాయి.

(3) ప్రతి ప్రశ్నకు **10** మార్కులు కేటాయించబడ్డాయి.

(4) ప్రశ్నా పత్రం ఇంగ్లీషులో తయారుచేయబడి, తెలుగులోనికి అనువదించబడినది.

(5) మూల్యాంకనం కొరకు ఇంగ్లీషులో ఇవ్వబడిన ప్రశ్నా పత్రాన్ని ప్రామాణికంగా పరిగణిస్తారు.

(6) సమాధాన పత్రంలో ప్రచురించబడిన ప్రతి ప్రశ్న క్రింద ఇవ్వబడిన ఖాళీ ప్రదేశంలో మాత్రమే సమాధానాన్ని రాయాలి. ఈ సూచనను ఉల్లంఘించినచో అట్టి సమాధానం మూల్యాంకనం చేయబడదు.

---

## SECTION – I

1. Explain the various concepts of national income. What are the limitations of GDP in representing of welfare of people ?

**OR**

What is structural transformation and explain the nature of structural transformation in Indian economy ?

జాతీయ ఆదాయపు వివిధ భావనలను వివరించండి. ప్రజా సంక్షేమాన్ని ప్రతిబింబించడంలో స్థూల జాతీయ ఉత్పత్తి యొక్క బలహీనతలేమిటి ?

**లేదా**

నిర్మాణాత్మక మార్పు అంటే ఏమిటి ? భారతదేశ ఆర్థిక రంగంలో జరిగిన నిర్మాణాత్మక మార్పుల స్వభావాన్ని వివరించండి.

2. Explain the salient features of inclusive growth strategy of Twelfth Five Year Plan.

**OR**

Critically appraise the objectives and major achievements in Indian economy during the Planning era during 1950-91.

12 వ పంచవర్ష ప్రణాళికలో పొందుపరిచిన సమ్మిళిత వృద్ధి వ్యూహాన్ని వివరించండి.

**లేదా**

భారత ఆర్థిక వ్యవస్థలో 1950-91 కాలంలో ప్రణాళికల లక్ష్యాలను, అవి సాధించిన విజయాలను తెలుపండి.

3. What are the effective strategies for the removal of poverty ? What is the experience of different anti-poverty programs in India ?

**OR**

Make a comparative assessment of superiority of Mahatma Gandhi National Rural Employment Act 2006 over the previously followed government employment programs.

పేదరిక నిర్మూలనకు కావలసిన వ్యూహాలేమిటి ? భారత దేశంలో అమలైన దారిద్ర్య నిర్మూలనా కార్యక్రమాల అనుభవాన్ని వివరించండి.

**లేదా**

2006 మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని గతంలో అమలైన ఉపాధి పథకాలతో పోల్చుతూ, ఏ విధంగా మెరుగైనదో వివరించండి.

4. Comment on the controversy between the Reserve Bank of India and the Ministry of Finance over administration of interest rate.

**OR**

The Central Bank autonomy is important for conducting a consistent monetary policy. Comment.

భారతీయ రిజర్వ్ బ్యాంకుకు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు వడ్డీ రేట్ల నిర్వహణలో జరిగిన వివాదంపై వ్యాఖ్యానించండి.

లేదా

స్థిరమైన ద్రవ్య విధానానికి కేంద్ర బ్యాంకుకు స్వయం ప్రతిపత్తి చాలా అవసరం. దీనిపై వ్యాఖ్యానించండి.

5. What are the objectives of Goods and Services Act and what would be its impact on economic growth ?

**OR**

What are the changes effected in tax policy in India after the implementation of the recommendation of Tax Reforms Committee in 1994 ?

వస్తు సేవల చట్టం (గూడ్స్ అండ్ సర్వీసెస్ ఆక్ట్) యొక్క లక్ష్యాలను వివరిస్తూ, ఆర్థిక వృద్ధిపై ఈ చట్టం ఏ విధంగా ప్రభావితం చేస్తుందో రాయుము ?

లేదా

పన్నుల సంస్కరణల కమిటీ (Tax Reforms Committee) 1994 సూచనలకు అనుగుణంగా భారత పన్ను విధానంలో వచ్చిన మార్పులను వివరించండి.

## SECTION – II

6. Explain the socio-economic basis for land reform policy. Appraise the implementation of land reforms in the State of Andhra Pradesh.

**OR**

How can one justify state acquiring land from its citizens ? Critically appraise the changes in the policy of compensation.

భూసంస్కరణల విధానానికి గల సామాజిక-ఆర్థిక ప్రాతిపదికను వివరించండి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో భూసంస్కరణల అమలును సమీక్షించండి.

లేదా

పౌరుల నుండి ప్రభుత్వ భూసేకరణ ఏ విధంగా సమర్థనీయం ? భూ నిర్వాసితులకు అమలు చేసిన పునరావాస విధానాల్లోని మార్పులను వివరించండి.

7. What are salient features of the micro-finance model of linking self-help groups with the scheduled commercial banks for women empowerment and poverty eradication ?

**OR**

"Imbalances in irrigation development in the Andhra Pradesh has led to serious regional inequality." Examine the statement.

మహిళా సాధికారత మరియు దారిద్ర్య నిర్మూలనకు రాష్ట్రంలో అమలైన స్వయం సహాయక బృందాలు-షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల సూక్ష్మ విత్త నమూనా ప్రధాన లక్షణాలు ఏవి ?

లేదా

"నీటిపారుదల అభివృద్ధిలో ఉన్న అసమానతలు ఆంధ్ర ప్రదేశ్ లో ప్రాంతీయ అసమానతలకు దారితీసాయి". ఈ వ్యాఖ్యను పరిశీలించండి.

8. A multi-pronged approach has enabled a drastic decline in the incidence of child labour in the state. Explain the strategy.

**OR**

Explain theory of demographic transition. Analyse the factors responsible for demographic changes in A.P.

బహుముఖ వ్యూహం ద్వారా బాల కార్మికులను తగ్గించడంలో రాష్ట్రం కృతకృత్యం అవడం జరిగింది. ఈ వ్యూహాన్ని వివరించండి.

లేదా

జనాభా పరివర్తన సిద్ధాంతంను వివరించండి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన జనాభా పరివర్తన వెనక గల కారణాలను విశ్లేషించండి.

9. Explain the case of diversion of Telangana revenue surpluses under united Andhra Pradesh administration.

**OR**

How did the State of Andhra Pradesh managed to eliminate the revenue deficit during 1997-2005 ?

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణా రెవెన్యూ మిగులును ప్రక్కదోవ పట్టించారన్న అంశాన్ని పరిశీలించండి.

**లేదా**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 1997-2005 కాలంలో రెవెన్యూ లోటును అంతం చేయడంలో ఏ విధంగా సఫలీకృతం చెందింది ?

10. Public sector performance deteriorated more due to administrative policies of the state rather than any other reason. Defend this statement with the help of examples.

**OR**

Explain how information and communication technologies have enhanced modes of governance in the State of Andhra Pradesh during.

రాష్ట్ర పాలనా విధానాల వల్లనే ప్రభుత్వ సంస్థల పనితీరు దిగజారిందనే వాదనను ఉదాహరణల సహాయంతో సమర్థించండి.

**లేదా**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానంతో పరిపాలనా తీరును మెరుగు పరిచిన తీరును వివరించండి.

## SECTION – III

11. Critically appraise the nature of industrial growth in Telangana in the past five decades with reference to income, employment and environment.

**OR**

Even though the industrial growth was concentrated in Telangana region, according to the popular perception, it did not help the people of the region under united Andhra Pradesh. Appraise the statement.

గత ఐదు దశాబ్దాల కాలంలో తెలంగాణలో జరిగిన పారిశ్రామిక అభివృద్ధిని ఆదాయ, ఉపాధి మరియు పర్యావరణ కోణాల్లో విమర్శనాత్మకంగా విశ్లేషించండి.

**లేదా**

ఉమ్మడి రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి తెలంగాణా ప్రాంతంలో జరిగినప్పటికీ, జనాభిప్రాయంలో దాని వల్ల అక్కడి ప్రజలకు పెద్దగా లాభం జరగలేదన్న వాదాన్ని విశ్లేషించండి.

12. Analyse the differences between sources of irrigation between Coastal Andhra, Rayala Seema and Telangana in the united Andhra Pradesh and their consequences.

**OR**

Minimum Support Prices are not covering cost of production for several crops. What are the alternative strategies to address the viability of farming ?

సమైక్య ఆంధ్ర ప్రదేశ్ లోని కోస్తా ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల్లో అమలైన నీటి పారుదల వ్యవస్థలోని తేడాలను వివరిస్తూ వాటి పర్యవసానాలపై వ్యాఖ్యానించండి.

**లేదా**

చాలా పంటలలో కనీస మద్దతు ధర ఉత్పత్తి ఖర్చును కూడా అందుకోవడంలో వైఫల్యం చెందుతోంది. ఈ పరిస్థితులలో రైతులకున్న ప్రత్యామ్నాయ మార్గాలేమిటి ?

13. Critically appraise privatization of education in the State of Andhra Pradesh.

**OR**

Administration of public health has deteriorated in the last three decades. Examine the statement and explain the social consequences.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన విద్యారంగ ప్రైవేటీకరణపై విమర్శనాత్మక విశ్లేషణ చేయండి.

**లేదా**

రాష్ట్రంలో ప్రజా వైద్య నిర్వహణ గత మూడు దశాబ్దాల కాలంలో క్షీణించింది. ఈ వాదనను పరిశీలిస్తూ, దాని పర్యవసానాలను వివరించండి.

14. Institutional credit to agricultural sector has become inequitous in the State. Describe the nature of the inequality.

**OR**

Critically examine the decline of cooperative sector in agricultural credit in the State.

రాష్ట్రంలో వ్యవసాయ వ్యవస్థాగత రుణ సదుపాయం అత్యంత అసమానంగా తయారయింది. ఈ అసమానతల లక్షణాలను వివరించండి.

లేదా

రాష్ట్రంలో వ్యవసాయ సహకార సంఘాల వైఫల్యాలను విమర్శనాత్మకంగా వివరించండి.

15. Suggest the necessary policy support for developing a sustainable medical tourism in the State.

**OR**

Describe the importance of public transport and communications for equitable growth.

రాష్ట్రంలో వైద్య పర్యాటక రంగం అభివృద్ధికి కావల్సిన ప్రభుత్వ విధానాలను సూచించండి.

లేదా

సమాన అభివృద్ధి కొరకు ప్రజా రవాణా మరియు సమాచార రంగాల పాత్రను వివరించండి.

---